| Publication | Andhra Jyothy | Page No. | 8 |
|---|---|---|---|
| Edition | Print | Date | 20-May-18 |


పెరిగిన ఉత్పత్తి

గత ఏడాదితో పోలిస్తే 2017-18 చక్కెర సీజన్‌లో తెలుగు



# 2020 నాటికి రూ.5,872 కోట్ల టర్నోవర్

**ఏపీలో పెద్ద ఎత్తున గిడ్డంగుల ఏర్పాటు**

**ఎస్ఎల్‌సిఎం సిఇఒ సందీప్ సభర్వాల్**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఢిల్లీకి చెందిన సోహన్ లాల్ కమొడిటీ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఎల్‌సిఎం) భారీగా కార్యకలాపాలను విస్తరిస్తోంది. ప్రస్తుతం కంపెనీ దేశవ్యాప్తంగా 2,807 గిడ్డంగులు, 19 శీతల గిడ్డంగులతో రైతులు, వ్యాపారులు, ప్రాసెసింగ్ సంస్థలు, ఎగుమతి, దిగుమతిదారులకు వివిధ సేవలందిస్తోంది. ఇందులో 31 గిడ్డంగులు ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నాయి.

'ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి పెరుగుతోంది. ఈ ఉత్పత్తులు పాడవకుండా వీలైనన్ని శీతల గిడ్డంగులు ఏర్పాటును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎపి లో మరిన్ని గిడ్డంగులు ఏర్పాటు చేయబోతున్నాం' అని కంపెనీ సిఇఒ సందీప్ సభర్వాల్ చెప్పారు. మరోవైపు తెలంగాణలోను కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఎస్ఎల్ సిఎం సిద్ధమవుతోంది. ముఖ్యంగా త్వరగా పాడేపోయే వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

2009లో కార్యకలాపాలు ప్రారంభించిన ఎస్ఎల్ సిఎం గత ఆర్థిక సంవత్సరం (2017-18) రూ.3,422.52 కోట్ల టర్నోవర్ సాధించింది. వ్యాపార విస్తరణ ద్వారా 2020 నాటికి రూ.5,872.75 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సభర్వాల్ చెప్పారు.

## రైతులకు మేలు

ప్రస్తుతం రైతులు మంచి ధర ఉంటే తమ ఉత్పత్తులను వెంటనే మార్కెట్లో అమ్ముకోవడం లేదా ఇంట్లో నిల్వ చేసుకోవాల్సి వస్తోంది. కొద్దో గొప్పో ఆర్థిక స్తోమత ఉన్న రైతులు మాత్రం ప్రైవేట్ గిడ్డంగులను ఆశ్రయిస్తున్నారు. ఆ గిడ్డంగుల్లోనూ సరైన నిల్వ సౌకర్యాలు లేకపోవడంతో పది శాతం వరకు పంట నష్టపోతున్నారని సభర్వాల్ తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో గిడ్డంగులు ఏర్పాటు చేయటమే కాకుండా పంట నష్టం అర శాతం కూడా మించదని చెప్పారు. దీనికి తోడు సంస్థ గిడ్డంగుల్లో నిల్వ చేసే వ్యవసాయ ఉత్పత్తులకు వేర్ హౌజ్ రసీదుల ఆధారంగా సంస్థకు చెందిన ఎన్‌బిఎఫ్‌సి ద్వారా 'కిసాన్‌ధన్' పేరుతో వ్యవసాయ రుణాలు సమకూరుస్తున్నట్లు సభర్వాల్ చెప్పారు. ప్రస్తుతం కంపెనీ భారత్‌తో పాటు మయన్మార్‌లోను సేవలందిస్తోంది. త్వరలో వియత్నాం, కాంబోడియా, లావోస్‌తో పాటు ఆఫ్రికా దేశాలకూ విస్తరించాలని భావిస్తోంది.